# ఓ రామ సిలక O Rama Silaka Lyrics in Telugu

గాలిలో తేలిపోతున్న నిన్ను చూడగానే
మబ్బుల్లో ఎగిరిపోతున్న నిన్ను కలువగానే

ఏ దేవుడు పంపిండో నిన్ను దండమెట్టుకోవాలే
నీతోనే నా రాత వందేళ్లు రాసి పెట్టుకున్నాలే
బంగారాన్ని తింటావా ఏందే ఇంత ముద్దుగా ఎట్ట పుట్టావే

ఓ రామ సిలక నన్ను కిందేసి పైనేసి తొక్కేసి సంపేయాకే
నా రామ సిలక నీ సుపుల్తో నన్నిట్టా కట్టేసి ఎళ్ళిపోకే
ఓ రామ సిలక నన్ను కిందేసి పైనేసి తొక్కేసి సంపేయాకే
నా రామ సిలక నీ సుపుల్తో నన్నిట్టా కట్టేసి ఎళ్ళిపోకే

వారం వారం గుడికే నే తిరుగుతున్నా
నిన్నే కలపమని దేవుడికే చెప్పుతున్నా
గారం గారాబంగా నిన్నే నే చూస్తూ ఉన్నా
నిన్నే కలకాలం అట్టానే చూసుకోవాలని

నీతో ఉంటె చాలే పిల్ల.. లోకాన్నే మరిసిపోతనే
నీతోనే మాట్లాడుతుంటే నాలోనే నేనుండనే
పడిపోయా నీకే నీ మైకంలో ఉండిపోయా

ఓ రామ సిలక నన్ను కిందేసి పైనేసి తొక్కేసి సంపేయాకే
నా రామ సిలక నీ సుపుల్తో నన్నిట్టా కట్టేసి ఎళ్ళిపోకే
ఓ రామ సిలక నన్ను కిందేసి పైనేసి తొక్కేసి సంపేయాకే
నా రామ సిలక నీ సుపుల్తో నన్నిట్టా కట్టేసి ఎళ్ళిపోకే

చిన్ని చిన్ని కోరికలెన్నో కలలోనే కంటూ ఉన్నా
బుజ్జి బుజ్జి నీ మనసుతో అన్నీ నువ్వే నెరవేర్చారాదే
గట్టి గట్టి గుండెటోన్నే నిన్నే చూసి పడిపోయానే
నీటిలోని ఉప్పులాగా నీ ప్రేమకే నే కరిగిపోయానే

అమ్మి అమ్మి అంటూ నిన్నే ముద్దుగా పిలుసుకుంటానే
నువ్వే అలిగి కూసుంటే పిల్ల నిన్నే నే బుజ్జగిస్తానే
కొట్టినా తిట్టినా నిన్నే నేను ఒదిలి పోనే

ఓ రామ సిలక.. ఈ పిల్లోడి బాధను కూసింత చూసి పోవే
ఓ రామ సిలక.. ఈ చిన్నోడి చెంతకి నువ్వెళ్ళి చేరుకోవే
ఓ రామ సిలక.. ఈ పిల్లోడు నీ కోసం పడిగాపు కాస్తున్నాడే
ఓ రామ సిలక.. ఈ చిన్నోడ్ని నువ్వే వదిలేసి వెళ్ళిపోకే.

BHARAT lyrics

భారత్లిరిక్స్.కోమ్

*More Lyrics from SL Entertainment*

BHARAT lyrics